# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :95 | బుధవారం 05 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-


## ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు




రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు నేడు సుప్రీం కోర్టు లో విచారణ జరిగింది. బీఆర్ఎస్ బీ ఫారం మీద గెలిచి, అధికార పార్టీలోకి మారిన 10 ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీం.. ప్రజాప్రతినిధుల పదవీ కాలం

## బీజేపీ అంటే నమ్మకం కాదు.. అమ్మకం

### కేటీఆర్

బీజేపీ అంటే నమ్మకం కాదు అమ్మకమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (CCI)ని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీసీఐని పునఃప్రారంభిస్తామని మాటిచ్చి, ఓట్లు, సీట్లు దండుకుని చివరికి స్క్రాప్ కింద అమ్మేస్తారా అంటూ నిలదీశారు. సీసీఐపైనే కోటి ఆశలు పెట్టుకుని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? వారి ఆర్థనాదాలు వినిపించడం లేదా మండిపడ్డారు.




## మార్చి 6న

### తెలంగాణ మంత్రివర్గ సమావేశం



బడ్జెట్ సమావేశాలు దగ్గర పడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. అందుకోసం ఈనెల 6న కేబినెట్ మీటింగ్ నిర్వహించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఈ సమావేశం జరగనుంది.

## తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలపై

# ఢిల్లీలో కీలక చర్చలు

ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చించినట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.




కాగా.. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు.

## సీఎం వైఖరిని చూసి ఊసరవెల్లి సైతం ఉరేసుకునే పరిస్థితి




### : హరీశ్‌రావు

ప్రతీ అంశం లో ప్లేటు ఫిరాయిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూముల అమ్మకంపై కూడా తన నాలుకను మడత పెట్టి నిస్సిగ్గుగా నిధుల సమీకరణ కోసం వేలాల బాట పట్టిండు అని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. భూముల వేలంపై మారిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని చూసి ఊసరవెల్లి సైతం ఉరి వేసుకునే పరిస్థితి నెలకొన్నది అని విమర్శించారు.

ప్రభుత్వ భూములంటే పెద్దలిచ్చిన ఆస్తి అని, తెలంగాణ జాతి సంపద అని, ఆ భూములను అమ్మితే భవిష్యత్తులో స్మశానాలు నిర్మించాలంటే కూడా భూమి లేకుండా పోతుందని" నాడు పీసీసీ అధ్యక్షుడి హెూదాలో రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కార్చిండు. తాము అధికారంలోకి వస్తే ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోము అంటూ ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి ఇపుడు వేల కోట్ల విలువైన భూములను అగ్రాస్ వేసేందుకు తెరలేపిండు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**విలువైన ఆస్తులను కొల్లగొట్టేందుకు కుట్ర**

ప్రభుత్వ భూములను అమ్మబోమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించి మూడు నెలలైనా గడవక ముందే విలువైన ఆస్తులను కొల్లగొట్టేందుకు కుట్ర పన్నారు. పవిత్ర అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలను నీటి మూటలు చేస్తూ, నిధుల సమీకరణ పేరుతో ఇప్పుడు నిస్సిగ్గుగా భూములను అడ్డికి పావుశేరుకు అమ్ముతుండటం కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు అద్దం పడుతున్నది. మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియమకానికి (ఆర్ఎఫ్‌పీ) గత నెల 28న టెండర్లు పిలవడం దిగజారుడు తనానికి పరాకాష్ట అని హరీశ్‌రావు మండిపడ్డారు.

## మండలిలో బొత్సకు మంత్రి లోకేష్ సవాల్

ఏపీ శాసనమండలి సమావేశాల్లో టీడీపీ, వైసీపీ సభ్యుల మధ్య మాటల యుద్ధం నడిచింది. వీసీల రాజీనామా అంశంపై మండలిలో రగడ చోటు చేసుకుంది. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌లను బెదిరించారని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై మండలిలో ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేశారు మంత్రి లోకేష్ . వైస్ ఛాన్సలర్‌లు స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్టు ఇచ్చిన లేఖలను లోకేష్ సభలో చూపించారు.




## దేశంలో కార్పొరేట్ వ్యవస్థ రాజ్యమేలుతోంది.. : మీనాక్షి నటరాజన్

ప్రజాస్వామ్యంలో ఎవరైనా తమ సమస్యలపై ప్రభుత్వాలను, పాలకులను ప్రశ్నించే హక్కు ఉందని.. ఇందుకోసం ప్రత్యేక అనుమతులు అవసరం లేదని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. మంగళవారం (మార్చి 4) హైద్రాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్?లో ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ మహా సభలకు మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణ ఉద్యమకారురాలు మేధాపాట్కర్ లాంటి వారు మూసీ నది పరివాహక ప్రాంతంలో పర్యటించడానికి వెళ్తే పోలీసులు అడ్డుకున్నారు.




## అలాంటి రాజకీయాలు విద్యా వ్యవస్థకు పెద్ద కళంకం




వీసీలను బెదరించిన వ్యవహారంపై ఏపీ శాసనమండలిలో రగడ చోటు చేసుకోవడంతో సభ వాయిదా పడింది. అనంతరం శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. వీసీల రాజనామాలపై దర్యాప్తు జరపమని రెండు రోజుల క్రితం కోరామని.. ఆధారాలు ఇవ్వాలని ప్రభుత్వం కోరిందన్నారు. అన్ని ఆధారాలు నేడు మండలి ముందుకి తీసుకొని వచ్చినట్లు తెలిపారు. గవర్నర్ నియమించిన వీసీలను ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏ విధంగా రాజీనామాలు చేయమని చెపుతారని విచారణ చేయమని చెప్పామన్నారు. అయితే ప్రభుత్వం తోక ముడుచుకొని వెళ్ళిందని విమర్శించారు.

## నేటిమాట

"మీరు ఏదైనా చేయాలనుకుంటే, మీరు మొదట అనుకోండి, మీరు చేయగలరని నమ్మండి."



\- గాంధీజీ

## మహిళలకు సూపర్ కానుక..

### ఉమెన్స్ డే ముందుగానే జీవో జారీ..

మహిళా దినోత్సవానికి ముందుగానే మహిళలకు సూపర్ కానుక ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వం. సీఎం రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు గుడ్ న్యూస్ చెప్పింది. దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడంపై మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పం తమదని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి పలు దఫాలు చెప్పారు. ఆ మాట మేరకు మహిళా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అందులో భాగంగానే అమలైందే.. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల కేటాయింపని చెప్పవచ్చు.




## రేవంత్ రెడ్డి బీజేపీ మీద ఎదురుదాడి చేస్తున్నారు..

తెలంగాణ ప్రభుత్వంపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తీవ్రంగా మండిపడ్డారు. పాలన చేతకాక అయోమయ, గందరగోళంతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారు రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్ట్ ముసుగులో గత ప్రభుత్వంలోని బీఆర్ఎస్ నేతలు లబ్ధి పొందారు.. ఆ ప్రాజెక్ట్ ఉత్తర భాగం రైతులకు నష్టం చేశారు అని పేర్కొన్నారు. ఇక, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆ రైతులకు న్యాయం చేస్తామని ప్రియాంక గాంధీతో చెప్పించారు.. కానీ, ఇప్పటి వరకు న్యాయం చేయలేదు.. అలైన్ మెంట్ మార్చలేదు అని ఆయన చెప్పుకొచ్చారు. ఉత్తర భాగం రైతులు అలైన్మెంట్ మార్చాలని అడిగితే పట్టించుకోని ముఖ్యమంత్రి.. దక్షిణ భాగంలో మాత్రం మార్చారు.. దీనిలో ఆంతర్యం ఎంటి.. రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చాలని అనుకుంటున్నారా అని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు.



## బీజేపీ అంటే నమ్మకం కాదు.. అమ్మకం: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్కకట్టి ఆన్‌లైన్‌లో టెండర్లు పిలవడం, సీసీఐ సంస్థ గొంతు కోయడమేనన్నారు. నిర్మాణ రంగంలో సిమెంటుకున్న డిమాండ్ దృష్ట్యా సీసీఐని ప్రారంభించి కార్మికులను కాపాడాలని బీఆర్ఎస్ పదుల సార్లు కేంద్రమంత్రులకు మొరపెట్టుకున్నా కనికరించకపోవడం ఆదిలాబాద్‌కు వెన్నుపోటు పొడవడమేనని చెప్పారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల్లో టౌన్ షిప్, 48 మిలియన్ లైమ్ స్టోన్ నిల్వలతో సకల వనరులున్న సంస్థను అంగడి సరుకుగా మార్చేసిన కేంద్రానికి ఉద్యోగులు, కార్మికుల గోస తగలక మానదన్నారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే దాకా కార్మికులతో కలిసి ఉద్యమిస్తాం.. సంస్థ పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

తుక్కు కింద అమ్మకానికి ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ..

ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రోత్సాహం అందించి వాటిని ఆదుకోవాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అండగా నిలుస్తున్నది. అస్మదీయులకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతూ ఉద్యోగులను రోడ్డుపాలు చేస్తున్నది. కార్పొరేట్‌కు అప్పగించే పనుల్లో భాగంగా ఆదిలాబాద్ సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)ని ప్రభుత్వం అమ్మకానికి పెట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మూతబడిన సీసీఐ యంత్ర సామగ్రిని స్క్రాప్ కింద వేలం వేయడానికి టెండర్లను ఆహ్వానించింది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం సిమెంటుకు డిమాండ్ భారీగా ఉంది. ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమను ప్రారంభించడానికి అన్ని వనరులు ఉన్నాయి. సీసీఐని ప్రారంభిస్తే 2,500 మందికి ప్రత్యక్షంగా, మరో 2,500 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. సీసీఐని ప్రారంభించాలని గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి పలుమార్లు విజ్ఞప్తి చేసింది. పరిశ్రమ పునఃప్రారంభానికి రాయితీలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జోగు రామన్నతో పాటు ఇతర బీఆర్ఎస్ నేతలు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండేలను కలిసి అనేకసార్లు వినతిపత్రాలు అందజేశారు. కానీ, మోదీ సర్కారు స్పందించలేదు. ఈ నేపథ్యంలో తాజాగా వేలాది మంది ఉపాధిని పట్టించుకోకుండా, స్థానికుల మనోభావాలను లెక్కచేయకుండా పరిశ్రమను కేంద్రం ప్రభుత్వం విక్రయించేందుకు చర్యలు చేపట్టింది.

రెండోసారి స్క్రాప్ వేలం

కేంద్రంలోని మోదీ సర్కారు ఈ పరిశ్రమను అమ్మేందుకు మూడేండ్ల నుంచి ప్రయత్నాలు చేస్తున్నది. మొదటిసారి స్క్రాప్ ఈ-వేలంలో భాగంగా 2022 మే 5న ఆన్‌లైన్‌లో బిడ్లను ఆహ్వానించింది. కేంద్రం నిర్ణయానికి వ్యతిరేకంగా బీజేపీ మినహా అన్ని పార్టీల నాయకులు అఖిలపక్షంగా ఏర్పడి ఆందోళనలు చేపట్టారు. దీంతో అప్పట్లో వేలం ప్రక్రియ నిలిచిపోయింది. మరోసారి ఈ టెండర్లను కేంద్రం పిలిచింది. ఈ నెల 7 నుంచి టెండర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేసుకోవచ్చని సూచించింది. మూతబడిన ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమలో 71 పరికరాలకు సంబంధించి వేలం ప్రారంభ ధర రూ.43.30 కోట్లు ఉంటుందని అధికారులు తెలియజేశారు. దీంతో జిల్లా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పునఃప్రారంభానికి అవకాశాలున్నా..

ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమ పునఃప్రారంభించడానికి అన్ని అవకాశాన్నా కేంద్ర ప్రభుత్వం కక్ష్యపూరిత ధోరణిని అవలంబిస్తున్నది. జాతీయ రహదారి-44 ఆనుకొని ఉన్న ఈ పరిశ్రమ నుంచి మహారాష్ట్రతోపాటు ఇతర ఉత్తరాది రాష్ట్రాలకు సిమెంట్ తరలించేందుకు రోడ్డు, రైలు మార్గం అందుబాటులో ఉన్నది. 772 ఎకరాల భూములు, 170 ఎకరాల్లో టౌన్‌షిప్, 48 మిలియన్ టన్నుల లైమ్‌స్టోన్ నిల్వలూ ఉన్నాయి. పరిశ్రమకు అవసరమైన విద్యుత్తుతోపాటు నీటి వనరులు ఉన్నాయి. సిమెంటు తయారీకి అపారమైన వనరులున్నా కేంద్ర ప్రభుత్వం మొండివైఖరితో పరిశ్రమను విక్రయానికి పెట్టడంపై కార్మిక సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సీసీఐని సందర్శించిన కేంద్ర మాజీ మంత్రి హన్స్‌రాజ్‌తోపాటు ఎన్నికల ప్రచారంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా పరిశ్రమను పురఃప్రారంభిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తున్నారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

మొదటి పేజీ తరువాయి

ప్రజాప్రతినిధుల పదవీ కాలం పూర్తయ్యే వరకు కూడా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తే ఇంక విలువలు ఏముంటాయని స్పీకర్ ను ప్రశ్నించింది. అయితే దీనిపై స్పందించిన స్పీకర్ తరపున న్యాయవాది.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు నోటీసులు తీసుకోవడం లేదని కోర్టుకు తెలిపారు. ఈ కేసులో ప్రతివాదులైన అసెంబ్లీ సెక్రెటరీ , స్పీకర్ , రాష్ట్రప్రభుత్వం , రాష్ట్ర ఎన్నికల కమిషన్ , హైకోర్ట్ రిజిస్ట్రార్ కు నోటీసులు జారీ చేసింది.

ఈ నోటీసులకు మార్చ్ 22 లోపు సమాధానం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ధర్మాసనం మార్చ్ 25కు వాయిదా వేసింది. అయితే తమ పార్టీ బీ ఫారం మీద గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించేలా ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్ట్ సింగిల్ బెంచ్.. ఆ 10 మంది ఎమ్మెల్యేలను తక్షణమే అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్ కు ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్ట్ సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ.. అసెంబ్లీ సెక్రెటరీ ప్రత్యేక బెంచ్ కు అప్పీల్ చేసుకోగా.. అనర్హులుగా ప్రకటించేందుకు ఎంత సమయం తీసుకోవాలో స్పీకర్ నిర్ణయం తీసుకోవచ్చని తెలిపింది. కాగా స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది ధర్మాసనం.

## ఈనెల 6న తెలంగాణ మంత్రివర్గ సమావేశం

మొదటి పేజీ తరువాయి

బడ్జెట్ సమావేశాలు దగ్గర పడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. అందుకోసం ఈనెల 6న కేబినెట్ మీటింగ్ నిర్వహించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఈ సమావేశం జరగనుంది. కాగా ఈ సమావేశంలో ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల బిల్లు , ఎస్సీ వర్గీకరణ అంశాలను చర్చించనున్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పలువురు మంత్రులతో కలిసి ఢిల్లీ వెళ్ళి ప్రధాని మోడీ తో రాష్ట్రంలోని పలు కీలక ప్రాజెక్టులపై చర్చించగా.. వాటిపై కేబినెట్ లో సీఎం చర్చించనున్నారు. అదే విధంగా మార్చ్ 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు లబ్ది చేకూరేలా మరిన్ని కొత్త పథకాలు తీసుకు రానున్నట్టు సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆయా పథకాలపై కూడా ఈ బేటీలో చర్చించనున్నారు ప్రభుత్వ పెద్దలు. ఈనెల 2వ వారంలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ అంశాలు కూడా ఈ చర్చలో కీలకంగా ఉండనున్నాయని తెలుస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వస్తున్న బీసీ రిజర్వేషన్ల బిల్లుకు బడ్జెట్ సమావేశాల్లో ఆమోదముద్ర వేయనున్నారు. ఈ బిల్లుకు ఎలాగైనా పార్లమెంటులో చట్టబద్ధత కల్పించి రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు వెళ్లాలని సర్కార్ ధృడ నిశ్చయంతో ఉన్న విషయం తెలిసిందే.

## దేశంలో కార్పొరేట్ వ్యవస్థ రాజ్యమేలుతోంది.. మీనాక్షి నటరాజన్

మొదటి పేజీ తరువాయి

పోలీసులు అలా అడ్డుకోవడం సరికాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలతో మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ఉద్యమాల్లో నేను మేధా పాట్కర్ లాంటి వారి నుంచి స్ఫూర్తి పొంది ప్రజా ఉద్యమాలు, రాజకీయాల్లోకి వచ్చి పని చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నలు లేవనేత్తే హక్కులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో కార్పొరేట్ వ్యవస్థ రాజ్యమేలుతోందని.. కానీ గాంధీ కోరుకున్న దేశంగా భారత్ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. భారత్ ఉత్పత్తిదారుల దేశంగా ఉండాలి కానీ.. ప్రస్తుతం పెట్టుబడిదారుల దేశంగా ఉందని.. ఈ పద్ధతి మారాలని అన్నారు.

అందుకోసం నేను కాంగ్రెస్ పార్టీ తరుపున కృషి చేస్తానన్నారు. దేశంలో కోటీశ్వరుడు, సామాన్యులు ఒకే టాక్స్ కడుతున్నారు. అంబానీ, అదానీ, చివరకు పాల పాకెట్ కొనుకునే సామాన్యులు సమానంగా టాక్స్‌లు కడుతున్నారు.. ఈ విధానాలు మారాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాలు పరిమితమైన అధికారులతో ఎన్నుకున్నారు.. కానీ ప్రభుత్వాలు రాజులుగా వ్యవహరించకూడదని సూచించారు.

# మహిళలకు సూపర్ కానుక..

మొదటి పేజీ తరువాయి

### ఉమెన్స్ డే ముందుగానే జీవో జారీ..

సీఎం రేవంత్ సర్కార్ ఏడాది పాలనలో మహిళా సంక్షేమానికి పలు పథకాలు అమలు చేసింది. అందులో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించారు. గృహ జ్యోతి పథకం ద్వారా ఒక కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా అందిస్తోంది. అలాగే పేద కుటుంబాలకు కేవలం రూ. 500 లకే సిలిండర్ ను అందిస్తోంది. తాజాగా ఈ నెల 8 న రానున్న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు వరాలు కురిపించేందుకు ప్రభుత్వం సిద్దమైంది.

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఇలా ఓ పక్కన ఏర్పాట్లు సాగుతుండగా, మరోవైపు సీఎం రేవంత్ సర్కార్ మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయిస్తూ జీవో జారీ చేయడం విశేషం. మహిళలకు అద్దె బస్సులు కేటాయించడం కేవలం మాటలేనని కొందరు సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం చేశారు. కానీ సీఎం రేవంత్ సర్కార్ ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళా దినోత్సవం ముందుగానే, అద్దె బస్సులు కేటాయిస్తూ జీవో జారీ చేయడం విశేషం.

మొదటి విడతలో 150 మండల సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయిస్తారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె రూ. 77, 220 చెల్లించేందుకు తెలంగాణ ఆర్టీసీ సిద్దమైంది. బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీని స్వయంగా ప్రభుత్వం ఇవ్వడం మరో విశేషం. దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

ఇప్పటికే కులగణన సర్వే విజయవంతం చేసి యావత్ దేశం చూపును ఆకర్షించిన సీఎం రేవంత్ సర్కార్, తాజాగా మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టి ఔరా అనిపించుకుంది. అందుకే తెలంగాణలో ఈ పథకం అమలు గురించి అన్ని రాష్ట్రాలు ఆరా తీస్తున్నాయట. కాగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మార్చ్ 8 న పరేడ్ గ్రౌండ్ వేదికగా 50 బస్సులను లాంఛనంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

మొత్తం మీద మహిళలకు ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించడం ద్వారా, వారి కుటుంబాలకు ఆర్థిక ప్రోత్సాహకం అందినట్లేనని చెప్పవచ్చు. ఒక కుటుంబం ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు మహిళల చొరవ అవసరం. అందుకే మహిళా శక్తిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇప్పటికే మహిళా సంఘాల అధ్వర్యంలో పెట్రోల్ బంకులు ప్రారంభించిన ప్రభుత్వం, ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించడం ఆనందంగా ఉందంటున్నారు మహిళలు.

## అలాంటి రాజకీయాలు విద్యా వ్యవస్థకు పెద్ద కళంకం

మొదటి పేజీ తరువాయి

వీసీలను బెదరించిన వ్యవహారంపై ఏపీ శాసనమండలిలో రగడ చోటు చేసుకోవడంతో సభ వాయిదా పడింది. అనంతరం శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. వీసీల రాజనామాలపై దర్యాప్తు జరపమని రెండు రోజుల క్రితం కోరామని.. ఆధారాలు ఇవ్వాలని ప్రభుత్వం కోరిందన్నారు. అన్ని ఆధారాలు నేడు మండలి ముందుకి తీసుకొని వచ్చినట్లు తెలిపారు. గవర్నర్ నియమించిన వీసీలను ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏ విధంగా రాజీనామాలు చేయమని చెపుతారని విచారణ చేయమని చెప్పామన్నారు. అయితే ప్రభుత్వం తోక ముడుచుకొని వెళ్ళిందని విమర్శించారు.

విచారణ చేయకుండా సవాల్ విసిరారని.. ఈ రోజు ఏమైందని ప్రశ్నించారు. సమాధానం చెప్పలేక దాబాయింపు, బుకాయింపులు, పరుష పదజాలంతో దూషణలు చేశారన్నారు. విచారణ జరగాలని.. వాస్తవాలు బయటకు రావాలని డిమాండ్ చేశారు. వీసీలు తప్పులు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. బెదిరింపులాతో రాజీనామాలు చేయించడం విద్యా వ్యవస్థకు కళంకమని ఎమ్మెల్సీ అన్నారు. వీసీలుగా క్వాలిఫైడ్ వాళ్ళను మాత్రమే నియమిస్తారని... దానికి ఒక కమిటీ ఉందని తెలిపారు. వీసీలుగా క్వాలిఫైడ్ కానీ వాళ్ళని నియమిస్తే విచారణ జరపాలన్నారు. ఉన్నత విద్యా శాఖ ఆదేశాలతో రాజీనామా చేయాలని ఆదేశించారని.. అన్న దానిపై విచారణ జరపాలని అడుగుతున్నామన్నారు.

ఎత్తు తగ్గితే ఊరుకోం...

పోలవరంపై ఎత్తు తగిస్తున్నారా లేదా చెప్పకుండా పూర్వపరాలు చెపుతూ గొప్పలు చెప్పుకొంటున్నారన్నారు. పోలవరం ఎత్తు తగ్గించడానికి వీలు లేదని స్పష్టం చేశారరు. 45.72 ఎత్తు తగ్గిస్తే పవర్ ప్లాంట్ రాదని.. ఉత్తరాంధ్ర, రాయలసీమకి నీళ్లు రావని తెలిపారు. పోలవరంపై ఎత్తు తగ్గింపు అంశాల్లో కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదన్నారు. చేనేత అంశంపై మాట్లాడితే.. బలహీన వర్గాల కోసం మాట్లాడితే శవాలపై పేలాలు ఎరుకోవడం అంటూ కించపరుస్తూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హామీలు ఇచ్చి మోసం చేసింది చంద్రబాబు అంటూ వ్యాఖ్యలు చేశారు. రూ.960 కోట్లతో నేతన్నను వైస్సార్సీపీ ఆదుకుందని తెలిపారు. ప్రభుత్వం సత్యదూరం అయిన మాటలు మాట్లాడుతోందన్నారు. 9 నెలల కాలంలో నేతన్నలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.

కేంద్రమే నిర్మించాలి.. కానీ

సవాల్ చేసినప్పుడు దమ్ము ధైర్యం ఉంటే విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే, మాట మీద నిలబడితే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పోలవరం అంచల వారీగా నిధులు ఇవ్వామని అడిగామని.. అందులో 41.15 ఉందన్నారు. పోలవరం 45.72 ఎత్తు వరకు ఉంటుందని చెప్పామన్నారు. పోలవరం ప్రజల జీవనాడీ అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు కాంట్రాక్టర్లకు లబ్ధికోసం పోలవరం పనిచేసిందని విమర్శించారు. రికార్డులు పరిశీలిస్తే వాస్తవాలు బయట పడతాయన్నారు. పోలవరం మన హక్కు అని.. కేంద్రం నిర్మించి ఇవ్వాలని కానీ కాంట్రాక్టర్ల కోసం చంద్రబాబు స్టేట్ బాధ్యత తీసుకుందని ఆరోపించారు.

వారికి వ్యతిరేకం కాదు..

విద్యుత్ డిస్కామ్‌లు సంక్షోభంలో ఉన్న వాటిని కాపాడటానికి రూ.47వేల కోట్లు పెట్టామని తెలిపారు. ఇప్పుడు ప్రజలపై వేసిన 15వేల కోట్లు ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు. 14 - 19 చేసిన అప్పులో 1/3 కూడా తాము అప్పులు చేయలేదని చెప్పుకొచ్చారు. "నేను మాట్లాడే ప్రతిమాట.. రికార్డులల్లో ఉన్నదే.. బడ్జెట్‌లో పెట్టిందే.. మేము ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కడా పోటీ చేయలేదు. కూటమి ప్రభుత్వం నిలబెట్టిన అభ్యర్థులకు మేము వ్యతిరేకం అని మాత్రమే చెప్పం. రిగ్గింగ్‌లు, డబ్బుల పంపిణీ, అధికార దుర్వినియోగం చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి గెలుపొందింది. రఘువర్మ మా అభ్యర్థి అని కూటమి నేతలు ప్రచారం చేశారు. ఇప్పుడు గెలిచిన వ్యక్తి తమ అభ్యర్థి అంటున్నారు.. మాకు పుట్టిన పిల్లోడని మా కొడుకు అనాలి..కానీ ఎవరికో పుట్టిన పిల్లాడు తమ పిల్లాడు అనడం సరైంది కాదు" అంటూ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు చేశారు.

## అడిగిన ప్రశ్నలకు ఇప్పటి వరకు సమాధానాలు రాలేదు



తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ రాశారు. అసెంబ్లీ సమావేశాల్లో తాను అడిగిన ప్రశ్నలకు సంబంధించిన వివరాల విషయమై లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖలో నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు ఇప్పటివరకు సమాధానాలు రాలేదని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ బిజినెస్ రూల్స్ 52(1) ప్రకారం, శాసనసభ్యులు అడిగిన నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు రాతపూర్వక సమాధానాలను సభా టేబుల్‌పై అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఉందని హరీశ్ రావు లేఖలో గుర్తు చేశారు.

## తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలపై ఢిల్లీలో కీలక చర్చలు

మొదటి పేజీ తరువాయి

రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సిడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ధాన్యం ప్రెక్యూర్‌కు సంబంధించి కేంద్రం తన వాటాను కొనుగోలు చేయాలని, అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులపై కూడా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ దృష్టికి సీఎం తీసుకెళ్లారు. దేశంలో ధాన్యం సేకరణలో పంజాబ్ మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో హర్యానా, మూడో స్థానంలో తెలంగాణ ఉంది.

ఇన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా.. సన్న బియ్యానికి రూ.500 బోనస్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో కంటే కూడా ఈ ఏడాది ఎక్కువగా ధాన్యం సేకరణ జరిగింది. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇవ్వకపోయిప్పటికీ లక్షల హెక్టార్లలో పంటను పండించి రూ.500 సబ్సిడీతో పంటను కొనుగోలు చేసింది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నుంచి రేషన్ సరఫరా ద్వారా సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన నిధులను తెలంగాణకు వెంటనే మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖకు సంబంధించిన ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మండలిలో బొత్సకు మంత్రి లోకేష్ సవాల్

మొదటి పేజీ తరువాయి

బెదిరించినట్టు లేఖల్లో ఎక్కడుందని మంత్రి ప్రశ్నించారు. మొత్తం 12 మంది వైస్ ఛాన్సలర్ల రాజీనామా చేశారని.. ఆ రాజీనామాలను గవర్నర్ ఆమోదించారని లోకేష్ తెలిపారు.

అంతకుముందు రాజీనామా చేసిన వైస్ ఛాన్సలర్ల విషయంపై కూడా విచారణ జరపాలని బొత్స కోరారు. బెదిరించకపోతే ఇంతమంది ఎలా రాజీనామా చేశారని ప్రశ్నిస్తూ... మీరు దీనిపై విచారణకు ఆదేశించాలని మండలిలో ఎమ్మెల్సీ కోరారు. బొత్స వ్యాఖ్యలపై మంత్రి అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో రికార్డులు తీయాలని.. ఆ రికార్డ్‌లో టీడీపీ ప్రభుత్వం బెదిరించినట్టు వైసీపీ సభ్యులు చేసిన ఆరోపణలను లోకేష్ ప్రస్తావించారు. వెంటనే తాము ఇచ్చిన ప్రివిలేజ్ నోటీస్‌ను ప్రివిలేజ్ కమిటీకి పంపాలని కోరారు. "బెదిరించి రాజీనామా చేయించారని మీ సభ్యులు ఆ రోజు అన్నారా? లేదా? అనేది చెప్పమనండి. బెదిరించలేదని నేను ఆధారాలు చూపించాను. అందువలనే ప్రివిలేజ్ మోషన్‌ను నేను మూవ్ చేస్తున్నాను" అని లోకేష్ తెలిపారు.

ఇంగ్లీష్‌లో త్రెటెన్ అనే పదం ఉందా చూపించాలంటూ మండలిలో మంత్రి సవాల్ చేశారు. రాజారెడ్డి చెల్లెలు వైసీపీ నేత, ప్రసాద రెడ్డి వైసీపీ కార్యకర్త.... వీళ్లా వైస్ ఛాన్సలర్‌లు అని ప్రశ్నించారు. దమ్మూంటే వైస్ ఛాన్సలర్‌లు చేసిన రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు ఎక్కడైనా ఉందా నిరూపించాలన్నారు. వైసీపీ నేత బొత్స తమ సభ్యులను లేచి నుంచొని నిరసన చెప్పాలని కోరుతున్నారని ఈ సందర్భంగా లోకేష్ ఆరోపించారు. దీంతో టీడీపీ, వైసీపీ సభ్యులు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. సభలో పరిస్థితి అదుపు తప్పడంతో సభను చైర్మన్ మోషన్ రాజు వాయిదా వేశారు.

సభ వాయిదా...

అయితే బ్రేక్ తరువాత శాసనమండలి ప్రారంభమవగా.. వెంటనే వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. వీసీలను బెదిరించిన వ్యవహారంపై విచారణ జరుపాలని నినాదాలు చేశారు. వెల్‌లోకి వెళ్లి మరీ నినాదాలు చేశారు. విచారణపై మంత్రి సమాధానం చెప్పాలని.. ప్రభుత్వం తరపున మాట్లాడే అవకాశం ఇవ్వాలని చైర్మన్ కోరారు. అయినా నినాదాలు చేస్తున్న వైసీపీ సభ్యులపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సభను ఆర్డర్‌లో పెట్టాలని మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామి కోరారు. వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృధా చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. వైసీపీ సభ్యుల నినాదాలు కొనసాగడంతో మండలి చైర్మన్ సభను బుధవారంకి వాయిదా వేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని చూసి ఊసరవెల్లి సైతం ఉరేసుకునే పరిస్థితి : హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

భూములను అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం..

కంచ గచ్చిబౌలి గ్రామం సర్వే నంబర్ 25 పరిధిలోని 400 ఎకరాలను బ్యాంకర్లకు తనఖా పెట్టిన సమయంలో ప్రభుత్వం 25 కోట్లకు ఎకరం చొప్పున రూ.10వేల కోట్లు ఇప్పటికే సమీకరించింది. ఇప్పుడు ఇదే భూమిని వేలం వేసి దాదాపు రూ.30వేల కోట్లను సమీకరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఒకవైపు బ్యాంకులో తనఖా పెట్టడం, మరోవైపు తనఖా పెట్టిన అవే భూములను వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కపట బుద్ధిని ఆధారాలతో సహా బయటపెట్టాను అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

అసెంబ్లీలో నిలదీస్తే.. భూ బదలాయింపు మాత్రమేనని బుకాయించారు..

జూన్ 26, 2024 నాడు విడుదల చేసిన జీవో ఎంఎస్ 54తో ఎకరానికి 75 కోట్ల చొప్పున మొత్తం 30వేల కోట్ల విలువైన భూములను అమ్ముతున్నారని నేను అసెంబ్లీలో నిలదీస్తే.. అలాంటిదేమి లేదని, టీజీఐఐసీకి చేస్తున్న భూ బదలాయింపు మాత్రమేనని బుకాయించారు. నిండు సభలో ముఖ్యమంత్రి సహా మంత్రులు తప్పుడు సమాధానం చెప్పి, సభను, సభ్యులను తప్పుదోవ పట్టించారు. అసెంబ్లీ అయ్యిందో, లేదో వెంటనే అదే భూమిని తనఖా పెట్టి రూ. 10వేల కోట్ల రుణం తెచ్చుకున్నరు. మల్లా అసెంబ్లీ మొదలయ్యే లోపే ఇప్పుడు అదే భూమిని అమ్మకానికి టెండర్లు పిలుస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు.

బ్రహ్మాండంగా ఉన్న రాష్ట్ర పరపతిని బజారు కీడ్చారు..

అధికారంలోకి రాగానే దివ్యమైన రాష్ట్రాన్ని దివాలా దివాలా అని దిగజారుడు రాజకీయాలు చేశారు. బ్రహ్మాండంగా ఉన్న రాష్ట్ర పరపతిని, ప్రతిష్టను బజారు కీడ్చారు. మూసీ సుందరీకరణ, హైడ్రా అంటూ లేనిపోని భయాందోళనలు సృష్టించి హైదరాబాద్ బ్రాండ్‌ను దెబ్బతీశారు. మొత్తంగా బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించిన తెలంగాణను మీ 14నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారు. తలాతోకలేని విధానాలు, నిర్ణయాల వల్ల రాష్ట్ర రాబడి తగ్గడం వల్ల చివరకు ప్రభుత్వ భూములను అమ్ముకొని ఆదాయం సమకూర్చుకునే స్థాయికి దిగజారారు. ఆ భూములను అమ్ముకోవాలన్నా మీకు, మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ పదేళ్ల కాలంలో సాధించిన అభివృద్ధిని ప్రచారం చేసుకోకతప్పడం లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు.

బహిరంగంగా ఎందుకు ఒప్పుకోవడం లేదు రేవంత్ రెడ్డి గారూ..

ఒకవైపు తెలంగాణ దివాలా తీసిందంటూనే, మరోవైపు మీరు రూపొందించిన రిక్వెస్ట్ ఫర్ ప్రపోసల్ (ఆర్ఎఫ్‌పీ)లో ఆర్థిక, సామాజిక రంగాల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్ అయ్యిందని, ఇండస్ట్రియల్ పాలసీ దేశానికే తలమానికం అని పేర్కొన్నారు. 2011-12 లో 3.6లక్షల కోట్లుగా ఉన్న జీఎస్డీపీ, 2020-21 నాటికి 11.5 కోట్లకు చేరిందని, దేశంలోనే అత్యధిక ఎకనమిక్ గ్రోత్ నమోదు చేసిందని స్పష్టంగా తెలిపారు. భూములు అమ్ముకోవడానికి డాక్యుమెంట్ల రూపంలో చెబుతున్న తెలంగాణ అభివృద్ధి గణాంకాలను, బహిరంగంగా ఎందుకు ఒప్పుకోవడం లేదు రేవంత్ రెడ్డి గారూ అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

యావత్ తెలంగాణకు క్షమాపణలు చెప్పాలి..

కేసీఆర్ చేసిన అభివృద్ధి మీరు ఎంత ప్రయత్నం చేసి దాచినా దాగదు. అసత్యాలు ప్రచారం చేయడం, ప్రతిపక్షాలను బుకాయించడం వంటివి ఇకనైనా మానుకోవాలని హితవు పలుకుతున్నా. భూములు అమ్మబోమని ప్రజలను, అసెంబ్లీని సైతం తప్పుదోవ పట్టించినందుకు యావత్ తెలంగాణకు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ భూములు అమ్మితే స్మశానానికి కూడా జాగ ఉండదన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు స్మశానాలకు భూములు ఎక్కడ పుట్టిస్తారో చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# మోత్కూరు మండల జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాలు అప్పగించాలి !

- రాజకీయాలు పక్కన పెట్టి జర్నలిస్టులకు న్యాయం చేయాలి
- జర్నలిస్టుల ప్లాట్ల పట్ల కాంగ్రెస్ పార్టీ మొండివైఖరి విడనాడాలి
- వేతనాలు లేకుండా విధులు నిర్వహించే జర్నలిస్టుల పట్ల చిన్నచూపు తగదు
- జర్నలిస్టులకు బిజెపి పూర్తి మద్దతు
- బిజెపి జిల్లా నాయకుడు ఏనుగు జితేందర్ రెడ్డి



మోత్కూర్ 04మార్చ్ ( క్రాంతి న్యూస్)గత ప్రభుత్వం మోత్కూరు మండల జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను వారికి భేషరతుగా అప్పజెప్పాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు ఏనుగు జితేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జామ చెట్ల బావి ప్రధాన రహదారి వెంట ఉన్న సర్వే నెంబరు 151 లో మోత్కూరు మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులకు 28 మందికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి జిల్లా కలెక్టర్ నుండి పట్టాలు అందజేసింది అని తెలిపారు. కానీ నేటి పాలకుల నిర్లక్ష్యంతో జర్నలిస్టులకు వచ్చిన ప్లాట్లు వారు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వచ్చిన ప్లాట్ల విషయంలో సమస్యలు ఏమి ఉన్నా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తీసుకొని వారికి న్యాయం చేయాలని కోరారు. ఎలాంటి వేతనాలు లేకుండా వృత్తి ధర్మం పాటించే జర్నలిస్టుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మంచిది కాదని ఆయన హితవు పలికారు. జర్నలిస్టు వృత్తిలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారని, వారి అభ్యున్నతికి పార్టీల కతీతంగా రాజకీయాలు పక్కకు పెట్టి జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి వచ్చిన ప్లాట్లను అప్పగించడంతో పాటు వారికి ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధనకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు అండెం సుధాకర్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శిలు గుంటి సతీష్, రాదారపు మల్లేష్, బత్తిని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ - బిఎస్పి తోనే సాధ్యం...

-బహుజన సమాజ్ పార్టీ వాజేడు మండల నూతన కమిటీ నియామకం.

-వాజేడు మండల అధ్యక్షులుగా కారం చిరంజీవి ..


-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఎస్పీ ఇంచార్జ్ తడికల శివకుమార్ ..



క్రాంతి దినపత్రిక // వాజేడు ( మార్చి 4) : రాజ్యాంగ పరిరక్షణకై బహుజన సమాజ్ పార్టీతో కలిసి రావాలని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి, భద్రాచల నియోజకవర్గ అదనపు ఇన్చార్జి తడికల శివకుమార్ అన్నారు. మంగళవారం వాజేడు మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం భద్రాచలం నియోజకవర్గం ఉపాధ్యక్షులు, వాజేడుమండల ఇన్చార్జి కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన పాత్రికేయుల ముఖాముఖిలో శివకుమార్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ. రాజ్యాంగ రక్షణకై పాటు పడుతుందని, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 12 నుండి 35 వరకు ఉన్న ప్రాథమిక హక్కుల సంరక్షణకై నిరంతరం పోరాడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు ప్రాంతంలో 1950 కి పూర్వం నివసిస్తున్నటువంటి అన్ని వర్గాల ప్రజలని ఎస్టీ జాబితాలో చేర్చాలని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగపరంగా చెప్పినప్పటికీ పాలక ప్రభుత్వాలు అది నెరవేర్చటంలో వైఫల్యం చెంది కొన్ని వర్గాల మధ్య అనేక సమస్యలకు కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆర్టికల్ 14, ఆర్టికల్ 17, ఆర్టికల్ 21, అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వాటి పరిష్కారం కొరకు బహుజన్ సమాజ్ పార్టీలో ఎస్సీలు ఎస్టీలు బీసీలు ఆధిపత్య కులాలలోని పేదలు మహిళలు, బి ఎస్ పి కి రాజ్యాధికారం అందించడం ద్వారా సమస్యలన్ని పరిష్కారం అవుతాయని పునరుద్ఘాటించారు. ఎస్సీ ఎస్టీ బీసీలు మత మైనార్టీలు, బహుజన సమాజ్ పార్టీ చేసే సామాజిక ఉద్యమానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్ వాజేడు మండల అధ్యక్షునిగా కారం చిరంజీవికి నియామక పత్రాన్ని అందించి నియమించారు. ఈ సందర్భంగా కొండ చరణ్ మాట్లాడుతూ భవిష్యత్తు రాజకీయాలు బహుజన వాదానిదేనని, ఎస్సీ ఎస్టీ బీసీ బహుజనులు అంతా బిఎస్పి తో కలిసి రావాలని కోరారు. అదేవిధంగా కారం చిరంజీవి తన మండల కమిటీ సభ్యులకు నియామక పత్రాలు ఇచ్చి నియమించుకున్నారు. వాజేడు మండల ఉపాధ్యక్షులుగా దుర్గం దేవ సహాయం, ప్రధాన కార్యదర్శిగా జనగం కేశవరావు, కోశాధికారి జాడి రామకృష్ణ, కార్యదర్శి సాధనపెల్లి మోహన్ రావు, మండల ఇసీ నెంబర్ కుమ్మరి స్వర బాబు లు నియమించారు. ఎన్నికైన కమిటీ సభ్యులు సెక్టార్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కావేరి మధు, సప్పిడి సాంబశివరావు, కుమ్మరి ఏసు, సప్పిడి రాంబాబు, సప్పిడి బాబు, ఎస్.కె అజ్జు, గజ్జల శివ, గజ్జల శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు లోని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల ముందస్తు అడ్మిషన్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

## మండల విద్యాధికారికి వినతిపత్రం



మోత్కూర్, 04మార్చ్( క్రాంతి న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ చైతన్య కార్పొరేట్ ఇతర ప్రైవేట్ పాఠశాలలు రాష్ట్ర విద్యా శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలకు సంబంధించిన పిఆర్వోలతో ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయని, ఈ విద్యా సంవత్సరం పూర్తికాకముందే (ఎస్ ఎస్ సి) పరీక్షలు పూర్తికాకముందే తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి విద్యార్థుల్ని అడ్మిషన్ల కోసం బలవంత పెడుతున్నాయని. ఈ వ్యవహారాన్ని అరికట్టాలని, నిబంధనలను పాటించకుండా వ్యవహరిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని విద్యాధికారి (ఎం ఈ ఓ) కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉప్పుల శాంతి కుమార్, మాట్లాడుతూ జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల దోపిడీ రోజురోజుకు పెరిగిపోతుందన్నారు,పది పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మండలం లోని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు వసంత పంచమి, అక్షరాభ్యాసం కార్పొరేట్ శ్రీ చైతన్య అన్యువల్ డే పేర్లతో డొనేషన్లు వసూలు చేసి పేద విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారుఅదేవిధంగా కార్పొరేట్ శ్రీ చైతన్య ఇతర ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడికి అడ్డుకట్ట వేయాలన్నారు లేనిచో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, నిర్వహిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చందు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన చేనేత కార్మికులకు అన్యాయం చెయ్యొద్దు

చేనేత పొదుపు పథకాన్ని వెంటనే ప్రారంభించాలి

గుండు వెంకటనర్సు

చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



మోత్కూర్ 04మార్చ్ (క్రాంతి న్యూస్ )

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోనీ క్షేత్ర స్థాయి పరిశీలన పేరుతో అర్హులైన చేనేత కార్మికులకు అన్యాయం చెయ్యొద్దని, అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ. గత ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి, చేనేతకు చేయుత, చేనేత భరోసా, చేనేత బీమా, పథకాలను ప్రవేశపెట్టిందని, క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి మొగ్గం కలిగిన ప్రతి చేనేత కార్మికునికి జియోట్యాగ్ నెంబర్ వేసి అమలు చేశారని, అవి చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోపడ్డాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం చేనేత కార్మికుల పోరాట ఫలితంగా ఆ పథకాలను పునర్ ప్రారభింస్తామని ప్రకటన చేసినప్పటికి, నేటికీ ప్రారంభించకుండా సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ, కార్మికులను అయోమయానికి గురించేస్తుందని విమర్శించ్చారు. ఇప్పటికే చేనేత శాఖ జిల్లా అధికారులు ఇంటింటికి తిరిగి జిల్లాలోని ప్రతి మగ్గాన్ని సర్వే చేశారని, కాని ప్రభుత్వం రీ సర్వే పేరుతో కాలయాపన చేస్తూ, అమలు చేయడంలో జాప్యం చేస్తుందని అన్నారు. చేనేత పొదుపు పథకాన్ని వెంటనే ప్రారంభించి అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు,

# ఒత్తిడి లేకుండా పదవ తరగతి పరీక్షలు రాయండి

- నా చెల్లెల్లు , తమ్ముళ్లు భవిష్యత్తు అధికారులు కావాలి
- పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, ఫ్యాడ్స్ అందజేసిన జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మామిడి శెట్టి కోటి....

వెంకటాపూర్ ,04 మార్చి (క్రాంతి న్యూస్):వెంకటాపూర్ మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి రానున్న పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అవసరమైన పెన్నులు, ప్యాడ్లు తదితర వస్తువులు విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ ఒత్తిడి లేకుండా పదవ తరగతి పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్నా ఆదేశాల మేరకు యువ నాయకుడు ధనసరి సూర్య సూచనల మేరకు వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు మరియు బాక్సులు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పంపిణీ చేశామన్నారు.

చదువు తోనే ఉన్నత భవిష్యత్తు ఉంటుందని అన్నారు. సీతక్క కూడా ప్రభుత్వ పాఠశాలలను చదువుతూ డాక్టర్ పి హెచ్ డి పట్టా పొంది ఈరోజు రాష్ట్ర మంత్రిగా మనందరికీ సేవలు అందిస్తున్నారని అన్నారు .




ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు రాయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు యూత్ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# ఐ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా అధ్యక్షునిగా బానోతు వెంకన్న నియామకం.

ములుగు జిల్లా ప్రతినిధి,04 మార్చి (క్రాంతి న్యూస్):ములుగుజిల్లా అంతర్జాతీయ మాన వ హక్కుల కమిషన్ అధ్య క్షునిగా బానోత్ వెంకన్న నియామకం అయ్యారు. ములుగు జిల్లా గోవింద రావుపేట మండలం గాం ధీనగర్ గ్రామానికి చెంది న బానోత్ వెంకన్నను జా తీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు షేక్ గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మానవ హక్కులకు ఎటువంటి భంగం కలగాకుండా తోడ్పడుతానని, మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ గొప్ప అవకాశం కల్పించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా పూర్తిస్థాయి కమిటీని నియమించిన తర్వాత మన హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని వెంకన్న అన్నారు.

# రామప్పను సందర్శించిన విద్యార్థులు



వెంకటాపూర్ ,04 మార్చి (క్రాంతి న్యూస్):వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయాన్ని జనగామ జిల్లాకు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విహారయాత్రలో భాగంగా రామప్పను సందర్శించారు. అనంతరం రామలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను గైడ్ తాడబోయిన వెంకటేష్ విద్యార్థులకు వివరించారు. అనంతరం రామప్ప గార్డెన్లో సేదతీరుతూ ప్రశాంతంగా ఆటలు ఆడుతూ సందడిగా గడిపారు.

# ఖబర్దార్ కొమరరెడ్డి తుమ్మనపల్లి శ్రీనివాస్



వరంగల్,04 మార్చి (క్రాంతి న్యూస్):గత 20 సంవత్సరాలు నుండి కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ చైర్మన్గా మరియు డైరెక్టర్లుగా కొమ్మాల సూర్య తండా, విశ్వనాధపురం,అనంతారం గ్రామ పరిధిలోని ప్రజలను ఎన్నుకోవడం జరిగింది. ఎందుకనగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఈ నాలుగు గ్రామపంచాయతీ పరిధిలో ఉంది మరియు ఈ గ్రామపంచాయతీ ప్రజలు దేవాలయ అభివృద్ధి గురించి ఎప్పుడు అందుబాటులో ఉంటారు కాబట్టి వారిని ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తుంది

గత సంవత్సరం దేవాలయ కమిటీ డైరెక్టర్లుగా ఇతర గ్రామపంచాయతీ సభ్యులను ఎవరికి తెలియకుండా వారి స్వార్థపు సొంత నిర్ణయంతో దేవాలయ కమిటీ డైరెక్టర్లను నిర్ణయించారు మరల అదే పంతాతో ఇతర గ్రామపంచాయతీ ప్రజలను దాదాపు పదిమంది సభ్యులను నిర్ణయించారు ఇదెక్కడి న్యాయం శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయం మా నాలుగు గ్రామపంచాయతీ శివారులోనిది కాబట్టి డైరెక్టర్లుగా మా గ్రామపంచాయతీ పరిధిలో ఉండే సభ్యులు మాత్రమే ఉండాలి

గత 20 సంవత్సరాలుగా ఎప్పుడు లేని ఈ ఆనవాయితీ ఇప్పుడెక్కడిది ఎందుకు వారి సొంత స్వార్థపు లబ్ధి కోసం నాలుగు గ్రామపంచాయతీ ప్రజల గొంతుకను నొక్కుతున్నారు...

వారికి అనుకూలంగా ఉన్న వ్యక్తులను మాత్రమే ఎన్నుకొని ఇతరులకు అవకాశం కల్పించడం లేదు ఎందుకు

అలా అయితే గీసుకొండ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీలో ఈ నాలుగు గ్రామపంచాయతీ ప్రజలకు అవకాశం ఎందుకు లేదు

ఎందుకనగా ఆ దేవాలయం మా నాలుగు గ్రామపంచాయతీ శివారులో లేదు కాబట్టి మాకు అవకాశం లేదు అలానే మా కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మా నాలుగు గ్రామపంచాయతీ శివారులోనిది కాబట్టి మ నాలుగు గ్రామపంచాయతీ ప్రజలకు మాత్రమే ఆలయ కమిటీ డైరెక్టర్లుగా అవకాశం ఉండాలి ఇతర గ్రామపంచాయతీ సభ్యులకు అవకాశం ఎందుకు ఇవ్వాలి

వెంటనే దేవాలయ కమిటీ డైరెక్టర్లను రద్దుచేసి మా నాలుగు గ్రామపంచాయతీ సభ్యులకు పూర్తి అవకాశం కల్పించాలి

అలానే ఇందిరమ్మ కమిటీ సభ్యుల విషయంలో సూర్య తండా గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నిర్ణయించి ఇచ్చిన సభ్యుల పేర్లు కాకుండా మండల సమన్వయ కమిటీ సభ్యులు వారికి అనుకూలంగా ఉన్న వారి పేర్లను నిర్ణయించి సూర్య తండా గ్రామ పార్టీ ఇచ్చినట్టు గ్రామ పార్టీ అధ్యక్షులు సంతకమును ఫోర్జరీ చేసి ఇందిరమ్మ కమిటీని నిర్ణయించారు ఇదెక్కడి న్యాయం

నేను బంజారా బిడ్డగా మా సూర్య తండ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అనునిత్యం పోరాడుతున్న పనిలో భాగంగా తుమ్మనపల్లి శ్రీనివాస్ మా సూర్య తండ పరిధిలో వెంచర్ను వేశారు ఆ వెంచర్ అభివృద్ధి పనులకు గాను అక్రమంగా మా సూర్య తండా పంచాయితీ మొరం మట్టిని తరలిస్తున్నప్పుడు నేను ఇది తప్పు అని అడ్డుపడ్డాను అప్పటినుండి నాపై శ్రీనివాస్ కక్ష కట్టి అడుగడుగునా నువ్వు లంబడోడివి అంటూ కించపరుస్తూ, కాంగ్రెస్ పార్టీ నుండి నిన్ను సస్పెండ్ చేయిస్తా, నువ్వు ఎలా తిరుగుతావో నేను చూస్తా అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు...

అలానే మా బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను గత నెల కొమ్మల శ్రీ లక్ష్మీనరసింహ ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది ఈ ఉత్సవ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా గౌరవ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారిని ఆహ్వానించడం జరిగింది. అయితే కొమరారెడ్డి బంజారాల ప్రోగ్రాం కు మీరు ఎలా వెళ్తారు అని ఎమ్మెల్యే గారిని అడ్డుకున్నారు...

అలానే తండా గ్రామ పార్టీ అధ్యక్షులకు కాన్ఫరెన్స్ కాల్ ఏర్పాటు చేసి ఆ జయంతి ప్రోగ్రాం కు ఎవరు వెళ్ళద్దు ఒకవేళ వెళ్తే పార్టీ నుండి సస్పెండ్ చేయిస్తానని మా బంజారా బిడ్డలను భయభ్రాంతులకు గురి చేశాడు.. అనునిత్యం బంజారా బిడ్డల అభివృద్ధిని అడ్డుకట్ట వేయిస్తున్న కొమరారెడ్డి...

నేను ఏదైనా కాంగ్రెస్ పార్టీలో తప్పు చేసినట్టు నిరూపిస్తే స్వతహాగా పార్టీకి రాజీనామా చేస్తాను, నేను వారు తప్పు చేసినట్టు నిరూపిస్తే పార్టీకి రాజీనామా చేస్తారా...

కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క వర్గానికి చెందినది కాదు అని భానోత్ రాఘవేంద్ర పిలుపునిచ్చాడు...

ఇప్పటికైనా బంజారా బిడ్డల వ్యతిరేక పనులు మానాలని భానోత్ రాఘవేంద్ర కోరారు

# ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్

## రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకన్న నాయక్ కు సన్మానం

**సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభించిన రాష్ట్ర నాయకులు బానోత్ వెంకన్న నాయక్**



చెన్నరావుపేట, 04 మార్చి( క్రాంతి న్యూస్):ఈరోజు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ లో సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించడానికి నర్సంపేట విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ కు వరంగల్ జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ శాఖ ఘనంగా సన్మానించారు. జాటోత్ యాకూబ్ నాయక్, దేవరాజు ఏకాంబరం, గుగులోత్ అమృ నాయక్, బానోత్ చదు నాయక్ లకు, బానోత్ వెంకన్న నాయక్ రసీదులు ఇచ్చి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఐక్య వేదిక నేత జాటోత్ కిషన్ నాయక్, శ్రావణ్ నాయక్, సుమన్ పాల్గొన్నారు

# విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

**వెంకటాపూర్ లో ఘనంగా లైన్మెన్ దినోత్సవ వేడుకలు**
**విద్యుత్ సిబ్బందిని సన్మానించిన సీఈ ఓపి శ్రీ రాజ్ చౌహాన్**



వెంకటాపూర్,04 మార్చి (క్రాంతి న్యూస్):విద్యుత్ వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని సీఈ ఓపి శ్రీ రాజ్ చౌహాన్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని సబ్ స్టేషన్ యందు లైన్మెన్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన మరియు అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు పంపిణీ లైన్ల ఉపకరణాలను నిర్వహించేందుకు ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ మరియు అత్యవసర సేవలకు తక్షణ పరిష్కారం కొరకు



సేవలు చేయాలని పేర్కొన్నారు. సంస్థను దేశంలోనే అత్యుత్తమ విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) గా తీర్చిదిద్దాలని ఆశయంతో ముందుకు సాగాలని ఈ లక్ష్యసాధనలో విద్యుత్ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ముఖ్యంగా వేసవిలో విద్యుత్ కొరతకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించాలని సిబ్బందిని కోరారు. విద్యుత్ సరఫరా అయ్యే క్రమంలో తగు జాగ్రత్తలు వహించాలని సిబ్బందికి ప్రత్యేకంగా తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులకు అత్యుత్తమంగా సేవలు అందజేస్తున్న వెంకటాపూర్ మండల విద్యుత్ సిబ్బందికి లైన్మెన్ దినోత్సవ సందర్భంగా శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డి ఈ ఎం ఆర్ టి సదానందం, ఏ డి ఈ ఆపరేషన్ ములుగు వేణుగోపాల్, ఏడిఈ కన్స్ట్రక్షన్ సందీప్ పటేల్, ఏఈ వెంకటాపూర్ రమేష్, వెంకటాపూర్ సబ్ ఇంజనీర్ సాంబరాజు మరియు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యవుతుంది. . కార్మికుల పిల్లలకు హామీ ఇచ్చిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం,04 మార్చి (క్రాంతి న్యూస్): ఎన్నో సంవత్సరాలుగా సింగరేణిలో మారుపేర్ల సమస్యతో కారుణ్య నియామకాల కింద రావలసిన ఉద్యోగాలను యాజమాన్యం ఇవ్వకుండా కార్మికులను ముప్పు తిప్పలు పెడుతుందని కార్మికుల పిల్లలు రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు వారి బాధను తెలియజేసుకున్నారు..వెంటనే దానికి సానుకూలంగా రాజ్ ఠాకూర్ స్పందించి సింగరేణి కార్మికులు అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా గౌరవమని, ఇట్టి విషయాన్ని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లానని, అతి త్వరలోనే వీరికి న్యాయం జరుగుతుంది అని చెప్పినారు. ఎవరు కూడా బాధపడ వద్దని, ఇది మన ప్రభుత్వం, ఖచ్చితంగా మీకు ఉద్యోగాలు ఇప్పించడం నా బాధ్యత అని పేర్కొన్నారు. అందరూ కూడా ధైర్యంగా ఉండాలి. ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని చేసి చూపిస్తాం, గత ప్రభుత్వం లాగా హామీలు ఇచ్చి వెనుకాడేది లేదు. 30 సంవత్సరాలు కార్మికుడు పనిచేసినప్పుడు లేని మారుపేరు ఇప్పుడెక్కడిది. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కూడా సింగరేణి సి&ఎండి బలరాం తో ఈ విషయంపై మాట్లాడారు. త్వరలో మంచి వార్త మీరు వింటారని రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కార్మికుల పిల్లలకు ధైర్యాన్నిచ్చారు

# కౌశిక్ హరి చొరవతో ఎన్ టి పి సి కాంట్రాక్ట్ కార్మికులకు అలవెన్సులు పెంచడానికి అంగీకరించిన ఎన్ టి పి సి యాజమాన్యం



రామగుండం,04 మార్చి (క్రాంతి న్యూస్):ఎన్ టి పి సి గోదావరి యూనియన్ అధ్యక్షులు కార్మిక నాయకుడు కౌశిక హరి ఎన్ టి పి సి హెచ్ఆర్ సీజీఎం ఏజీఎం తో ఎన్టీపిసి కాంట్రాక్టు కార్మికుల సమస్యల కోసం మాట్లాడారు. డిపెండెంట్ కార్మికులకు అలవెన్స్ 1020 రూపాయిలు 2380 రూపాయలు 1800 రూపాయలు ఇవ్వడానికి అంగీకరించారు అదే విధంగా కార్మికుడు ఒక్క మాస్టరు పోయిన కార్మికునికి 200 రూపాయలు కటింగ్ చేస్తున్నారు కాబట్టి ఇకముందు 200 రూపాయలు కటింగ్ చేయకుండా ఇవ్వాలని మాట్లాడారు. అలాగే రిటైర్మెంట్ వయోపరిమితిని 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచాలని మరియు ఆరు నెలలకు ఒకసారి గేటు పాసులు ఇవ్వాలని కోరగా ఎన్టీపిసి సీజీఎం కౌశిక హరి తో ఇస్తామని హామీ ఇచ్చారు

# మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు



ములుగు జిల్లా ప్రతినిధి,04 మార్చి (క్రాంతి న్యూస్):మార్చి 8 2025 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అనుమతితో టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా భాగస్వామ్యంతో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులందరికీ ఈనెల 5 ,6 తేదీలలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ఈ క్రీడా పోటీలు ఇండోర్ స్టేడియం గిరిజన భవన్ ( బండారుపల్లి రోడ్ ) నందు నిర్వహించడం జరుగుతుంది. కావున ములుగు జిల్లాలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగులందరూ ఈ క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

5వ తేదీన నిర్వహించే క్రీడా పోటీలు

షటిల్, స్కిప్పింగ్, చెస్, క్యారమ్స్, లెమన్ స్పూన్, గన్ని బ్యాగ్, మ్యూజికల్ చైర్, బెలూన్స్.

6వ తేదీన నిర్వహించే క్రీడా పోటీలు

తగ్ ఆఫ్ వార్, క్యాండిల్ లైట్ సింగింగ్, క్విజ్, మెమొరీ గేమ్ (బ్రెయిన్ వీటా), అంత్యాక్షరి, బకెట్ అండ్ బాల్, టెన్నికాయిట్.

ఈ క్రీడా పోటీలలో పాల్గొనదలచిన వారు వారి పేరును 5వ తేదీన గిరిజన భవన్ లో ఉదయం 10:30 గంటలకు రిసెప్షన్లో నమోదు చేసుకోవాలని అన్నారు.

# బాలాజీనగర్ 115వ డివిజన్ ఎదుర్కొంటున్న ప్రజాసమస్యలను వెంటనే పరిష్కారించాలి :వినోద్ కుమార్ గౌడ్



కూకట్పల్లి,04 మార్చి (క్రాంతి న్యూస్):కూకట్పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ 115వ డివిజన్ నందు గత కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్న ప్రజాసమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి కూకట్పల్లి జిహెచ్ఎంసి కార్యాలయం నందు డిప్యూటీ కమిషనర్ వంశీ కృష్ణ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కాలనీలో ప్రధానంగా నెలల తరబడి వెలగని వీధి దీపాలు, పార్కుల యందు పేరుకు పోతున్న చెత్తాచెదారం, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, సర్వీస్ రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బందులు వంటి పలు ప్రజాసమస్యలను డిప్యూటీ కమీషనర్ దృష్టికి తీసుకు రాగా వాటన్నింటికీ ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో సమీక్షించి పరిష్కారిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు సోమశేఖర్, భగవవంత్, వేణుగోపాల్, సత్యనారాయణ, సంతోష్, ప్రేమ్, అర్జున్, జగదీష్, శ్రీమతి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వెంకటేశ్వర స్వామి గుడి పూజారి తల్లి కి రక్తం సహకారం చేసిన( ఐ ఆర్ సి ఎస్ ) ఉపాధ్యక్షులు తూము రవీందర్ పటేల్



రామగుండం, 04 మార్చి(క్రాంతి న్యూస్): పెద్దపెల్లి కలెక్టరేట్ ఆవరణలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో పూజారిగా పనిచేసే రాఘవాచార్యులు తల్లి అనారోగ్యముతో ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించగా ఆమెకు ఏబీ పాజిటివ్ రక్తము అవసరం ఉన్నందున పెద్దపెల్లి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు తూము రవీందర్ కు సమాచారం అందించగా పెద్దపెల్లి జిల్లా, మంచిర్యాల జిల్లా మరియు కరీంనగర్ జిల్లాలో ఏ బి పాజిటివ్ రక్తము సేకరించుటకు ప్రయత్నించి చివరకు తూము రవీందర్ ఐ ఆర్ సి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరీంనగర్ జిల్లా ఐ ఆర్ సి ఎస్ బాధ్యులతో మాట్లాడి ఏ బి పాజిటివ్ రక్తమును సేకరించి రాఘవాచార్యులు తల్లి గారైన లక్ష్మీ నరసమ్మ కు రక్తము ఎక్కించి ఆమె ఆరోగ్యము తొందరగా కుదుటపడి కోలుకోనుటకు పెద్దపెల్లి డాక్టర్ టి.కిరణ్ కుమార్, ఫిజీషియన్ కు అందజేశారు. ఈ సందర్భంగా తూము రవీందర్, ఐ ఆర్ సి ఎస్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయుటకు ముందుకు రావాలని, చాలామంది రోగులు రక్తం సరైన సమయంలో అందక ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్క ఆరోగ్యవంతుడు ప్రతి రక్తపు చుక్కకు ఉన్న విలువను గుర్తించి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడి అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాఘవాచార్యులు, సీనియర్ సహాయకులు సమ్మయ్య మరియు డాక్టర్ టి.కిరణ్ కుమార్, ఫిజీషియన్ మరియు సాయి వంశీ హాస్పిటల్(పెద్దపల్లి) సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో స్పెక్ట్రమ్ స్కూల్లో ముల్క కొమరయ్య విజయోత్సవ , కృతజ్ఞత వందనాల.సమావేశం



రామగుండం, 04 మార్చి(క్రాంతి న్యూస్):ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్, నిజామాబాద్,కరీంనగర్,మెదక్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్ లో బీజేపీ అభ్యర్థి ముల్క కొమరయ్య ఘనవిజయం సాధించిన సందర్భంగా గోదావరిఖని లోని ప్రైవేట్ స్కూల్ స్పెక్ట్రమ్ స్కూల్ టీచర్స్ సమక్షంలో రామగుండం బీజేపీ పక్షాన , కృతజ్ఞత అభివందనాలు తెలియచేశారు,ఈ కార్క్రిక్రమం లో మహిళా మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్ మాట్లాడుతూ,మల్కా కొమరయ్య గెలుపు,తెలంగాణా ప్రజలు, విద్యావంతులు,ఉపాధ్యాయులలో చైతన్యం వచ్చింది అని, కాంగ్రెస్ వ్యతిరేకత మొదలైంది అని, ప్రజలు బీజేపీ పక్షాన నిలబడి ఉన్నారని, బీజేపీ పై నమ్మకం తో, మల్కా కొమ్మరయ్య కు ఓటు వేసి గెలిపించారు,అదే విధంగా ఎమ్మెల్సీ బీజేపీ విజయం రేపు రాబోయే ఎన్నికల్లో లో బీజేపీ కి విజయవకాశం ఉంటుందని పేర్కొన్నారు, ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం కాంగ్రెస్ వైఫల్యాలను నిలదీస్తామని పోరాడుతామని తెలిపారు. టీచర్ ఓటర్ మహాశయులకి కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యాక్రమం లో స్టేట్ కౌన్సిల్ మెంబెర్ సుల్వా లక్ష్మినర్సయ్య ,తిలకనగర్ మండల్ అధ్యక్షులు నవీన్ గౌడ్,సీనియర్ నాయకులు మహావాది రామన్న ,మాజీ మండల్ అదేక్ష్యులు దాసరి శ్రీనివాస్,చుక్కలు రాములు,మేకల శివ ,రవి, గోగుల రవీంద్రరెడ్డి,రాజు,పద్మ తదితరులు పాల్గొన్నారు.



# కంటికి రెప్పలా కాపాడుకుంటా..- హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి



పెద్దవంగర, 04 మార్చి(క్రాంతి న్యూస్స్):కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. కొడకండ్ల ఏఎంసీ డైరెక్టర్ కుందూరు మదన్మోహన్ రెడ్డి తల్లి నిర్మలమ్మ వయోభారంతో ఇటీవల మృతి చెందారు. స్వగ్రామం మండలంలోని పోచంపల్లిలో మదన్మోహన్ రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులను ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు బానోతు గోపాల్ నాయక్, దుంపల కుమారస్వామి, వేముల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఓరిగంటి సతీష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ జాను, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, బానోత్ సోమన్న, సోషల్ మీడియా రాంచరణ్ తదితరులు ఉన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ ఫోటో, దిమ్మెను తొలగించడం బాధాకరం

**దోషులను వెంటనే శిక్షించాలి**


**మొన్న లోయపల్లి, ఈరోజు కారేపల్లి లో**

**సత్య సేవాలాల్ మహారాజ్ ఒక వ్యక్తి కాదు శక్తి**

**అతనితో గెలికినోళ్లు నవాబుల రాజ్యాలు కూలిన మీరెంత**

**బంజారా హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్**

కారేపల్లి. చెన్నరావుపేట,04 మార్చి (క్రాంతి న్యూస్ బంజారా లు. లంబాడాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఫోటో, దిమ్మెను తొలగించడం బాధాకరం. దోషులను వెంటనే శిక్షించాలని బంజారా (లంబాడి )హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల బాయి డిమాండ్ చేశారు. కారేపల్లి మండల కేంద్రంలో తీవ్ర అవమానం జరిగింది. ఇటీవల కారేపల్లి మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందుకుగాను పోలీస్ స్టేషన్ కి ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలంలో సేవాలాల్ మహారాజు జయంతి వేడుకలను ప్రభుత్వ ఆధ్వర్యంలో బంజారా లు అంగరంగవైభవంగా జరుపుకున్నారు. అయితే వేడుకల నిర్వహణ దగ్గర నుండి బంజారా ఏర్పాటు చేసిన సేవాలాల్ మహారాజ్ చిత్రపటం, గద్దెలను ఏర్పాటు చేసుకున్నారు. గతంలో అక్కడే బంజారాల సీతాల భవనిలను ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించుకుంటు వస్తున్నారు. సోమవారం కొందరు స్థానిక వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు దగ్గర ఉండి ట్రాక్టర్ డోజర్ తో పూర్తిగా ధ్వంసం చేశారు. కనీసం సేవాలాల్ చిత్రపటాలను కూడా తీసి పక్కన పెట్టకుండా మూలన పడేయడంతో బంజారా జాతి దేవునికి తీవ్ర అవమానం జరిగింది. ఈ ఘటనపై. బంజారా ( లంబాడి ) హక్కుల పోరాట సమితి సంఘం నాయకు రాలు అజ్మీర సుశీల బాయ్ తీవ్రంగా ఖండిస్తూ, విద్యాసానికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు



# తల్లిని కోల్పోయిన ఆగని బిజెపి యువ నాయకుడు రాణా ప్రతాపరెడ్డి



చెన్నరావుపేట, 04 మార్చి(క్రాంతి న్యూస్): నర్సంపేట పట్టణంలోని 23 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బాణాల ఇంద్ర గారి భర్త బాణాల రాంబాబు గారు అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



ఈ కార్యక్రమం లో వారి వెంట నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచేందర్ రెడ్డి, బీజేవైఎం మాజీ నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగులు అంబేద్కర్, ఖానాపూర్ అధ్యక్షులు రాధారపు అశోక్,బీజేపీ నాయకులు తాళ్లపెల్లి రాము, తౌటం నిశాంత్ , జిల్లా బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ సభ్యత్వం కార్యక్రమం ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ నాయక్



ములుగు, 04 మార్చి(క్రాంతి న్యూస్):ములుగు జిల్లాలో ఈరోజు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ట్రైబల్ జర్నలిస్టులు సభ్యత్వ కార్యక్రమాన్ని నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ట్రైబల్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై రానున్న రోజుల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అలాగే ప్రతి ట్రైబల్ జర్నలిస్టు సభ్యత్వం మెంబర్షిప్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వారి ఆధార్ బయోడేటా ఫామ్ నింపి ఇవ్వాలని అలాగే రానున్న రోజుల్లో ప్రతి ట్రైబల్ జర్నలిస్టుకు తమ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి గిరిజన జర్నలిస్టుకు ఐడి కార్డు అసోసియేషన్ తరపున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గిరిజన జర్నలిస్ట్ తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు ఈ అవకాశం ఈనెల14 వ తారీకు వరకు నిర్వహిస్తున్నట్లు వారి తెలియజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న. ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్. గౌరవ అధ్యక్షులు సునీల్ కుమార్ సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్. సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# సిరల్లో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ ని కడిగేసే కూరగాయలు

హెల్త్ న్యూస్,04 మార్చి (టీజీ క్రాంతి న్యూస్):శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ఎక్కువ అయితే ముప్పు. ఈ రోజుల్లో చాలా మంది అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ రెండు రకాలు ఉంటుంది. ఒకటి చెడు కొలెస్ట్రాల్ (LDL), రెండు మంచి కొలెస్ట్రాల్ (HDL). మన శరీరంలో చెడ్డ కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) ఎక్కువైతేనే ప్రమాదం. చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే.. గుండె జబ్బులు, స్ట్రోక్, గుండెపోటు, హైపర్‌టెన్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల సిరల బ్లాక్ అవుతాయి. సిరల లోపలి గోడలకు కొలెస్ట్రాల్ అంటుకుని పేరుకుపోతుంది. దీంతో.. రక్తం సరిగ్గా గుండెకు చేరదు. రక్త ప్రసరణ మందగించడం వల్ల గుండె చాలా కష్టపడాల్సి వస్తుంది. దీని కారణంగా గుండె పోటు ప్రమాదం పెరుగుతుంది.

### కొలెస్ట్రాల్ తగ్గించే కూరగాయలు

గుండె ఆరోగ్యంగా ఉండాలంటే చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించుకోవాలి. జీవనశైలిలో మార్పులు, తినే ఆహారంపై దృష్టి పెట్టాలి. కొన్ని ఆహారాలు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది. జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. అందుకే తినే ఆహారంపై ఫోకస్ పెట్టాలి. కొన్ని





కూరగాయలను తీసుకోవడం వల్ల సిరల్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ క్లీన్ అవుతుంది. అధిక కొలెస్ట్రాల్ బారి నుంచి కాపాడే ఆ కూరగాయలేంటో ఓ లుక్కేద్దాం.

### బీట్‌రూట్

ఆరోగ్యానికి బీట్‌రూట్ చేసే మేలు అంతా ఇంతా కాదు. బీట్‌రూట్‌లో ఉండే కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్, విటమిన్ ఎ, సిలు శరీరానికి ఎంతో మంచివి. కరిగే ఫైబర్, నైట్రేట్ బీట్‌రూట్‌లో ఉంటాయి. ఇవి సిరలను శుభ్రపర్చడంలో సాయపడతాయి. దీంతో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గిపోతాయి. గుండె ఆరోగ్యం మెరగవుతుంది. రోజుకు ఒకటి లేదా రెండు బీట్‌రూట్‌ని తీసుకోవాలి. బీట్‌రూట్‌ని సలాడ్, కూర, స్మూతీగా తీసుకోవాలి. కావాలంటే బీట్‌రూట్ జ్యూస్ తాగినా మెరుగైనా ఫలితాలు ఉంటాయి.

### సొరకాయ

సొరకాయలో విటమిన్ సి, బి, రైబోఫ్లేవిన్, జింక్, థయమిన్, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. శరీరానికి హాని చేసే కొవ్వు ఇందులో ఉండదు. ఇందులో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిల్ని తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. సొరకాయ తినడం వల్ల ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గి.. గుండె ఆరోగ్యం మెరగవుతుంది. సొరకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గాలనుకునేవారికి బెస్ట్ ఆప్షన్. ఇక, సొరకాయని సలాడ్లు, జ్యూస్ రూపంలో తీసుకోవచ్చు. కావాలంటే సొరకాయని కూరగా చేసుకుని కూడా తినవచ్చు.

### పాలకూర

పాలకూరలో ఐరన్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కెతో పాటు మరెన్నో పోషకాలు ఉన్నాయి. పాలకూర తీసుకోవడం వల్ల టాక్సిన్స్ బయటకు పోతాయి. సిరల్లో పేరుకుపోయిన కొలెస్ట్రాల్‌ని కడిగేస్తుంది. అంతేకాకుండా కాలేయం చుట్టూ కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. పాలకూర తినడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. సలాడ్, సూప్, స్మూతీ, జ్యూస్ లేదా కూర రూపంలో ఆహారంలో పాలకూరను చేర్చుకోవచ్చు. కావాలంటే పప్పు లేదా రొట్టెల్లో కలిపి పాలకూరను తీసుకోవచ్చు. పాలకూరను ఏ రూపంలో తీసుకున్నా గుండె ఆరోగ్యం మెరగవుతుందని నిపుణులు చెబుతున్నారు.

### బ్రకోలి

బ్రకోలిలో సల్ఫర్, ఫైబర్, విటమిన్ సి ఉన్నాయి. వీటితో పోషకాలు కూడా మెండుగా ఉన్నాయి. ఇవి టాక్సిన్స్‌ను బయటకు పంపుతాయి. బ్రకోలిని తీసుకోవడం వల్ల కాలేయం చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోయి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బ్రకోలిని తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీ పవర్ కూడా పెరుగుతుంది. బ్రకోలిని ఉడకబెట్టడం, కాల్చడం, లేదా సూప్‌ల్లో జోడించి తీసుకోవచ్చు. కావాలంటే సలాడ్, కూర రూపంలో తీసుకోవచ్చు. బ్రకోలిని ఎలా తీసుకున్నా శరీరానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. బ్రకోలిలో కొలెస్ట్రాల్‌ను పీల్చుకునే ఫైబర్ ఉంటుంది. అదేవిధంగా, బ్రకోలీలో ఉండే ఫైటోకెమికల్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

# రాగులతో రొట్టెలను తయారు చేసి తింటే ఇన్ని లాభాలా..


హెల్త్ న్యూస్,04 మార్చి (క్రాంతి న్యూస్): ప్రస్తుతం చాలా మంది తమ ఆరోగ్యంపై దృష్టి సారిస్తున్నారు. అందులో భాగంగానే ఆరోగ్యకరమైన ఆహారాలను తింటున్నారు. ముఖ్యంగా మిల్లెట్ల వాడకం ఎక్కువైందని చెప్పవచ్చు. ఆరోగ్యం కోసం రకరకాల మిల్లెట్లను తింటున్నారు. మిల్లెట్లలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని చెప్పి వాటిని చాలా మంది తింటున్నారు. ఇక చిరు ధాన్యాల విషయానికి వస్తే వాటిల్లో రాగులు ముఖ్య పాత్ర పోషిస్తాయి. రాగులనే ఫింగర్ మిల్లెట్స్ అని కూడా అంటారు. ఈ మధ్య కాలంలో చాలా మంది రాగులను తమ ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. రాగులతో పిండి తయారు చేసి దాంతో జావ చేసుకుని తాగవచ్చు. లేదా రాగి పిండితో రొట్టెలను తయారు చేసి తినవచ్చు. రాగి రొట్టెలు ఎంతో రుచిగా ఉంటాయి. పైగా ఆరోగ్యకరం కూడా. మీరు రోజూ బరువు తగ్గించే ప్రణాళికలో ఉంటే, డయాబెటిస్ లేదా కొలెస్ట్రాల్ ఉంటే కచ్చితంగా రాగి రొట్టెలను ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

### చపాతీలను తినలేకపోతే..

రాగుల్లో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లో క్యాల్షియం, ఐరన్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. రాగులతో రొట్టెలను తయారు చేసి తింటే ఈ పోషకాలన్నింటినీ రోజూ పొందవచ్చు. గోధుమ పిండిలో గ్లూటెన్ ఉంటుంది. అందువల్లే ఈ పిండి సాగుతుంది. అయితే కొందరికి గ్లూటెన్ అంటే అలర్జీ ఉంటుంది. అలాంటి వారు గోధుమలతో తయారు చేసిన చపాతీలను తినలేకపోతుంటారు. అలాంటి వారు రాగులతో తయారు చేసే రోటీలను తినవచ్చు. వీటిల్లో గ్లూటెన్ ఉండదు. కనుక అలర్జీలు అన్న మాటే ఉండదు. అలర్జీలు ఉన్నవారు రాగులతో రొట్టెలను తయారు చేసి తింటే అనేక లాభాలను పొందవచ్చు.

### షుగర్, జీర్ణక్రియకు..


రాగుల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అంత సులభంగా పెరగవు. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు రోజూ రాగులతో రొట్టెలను చేసి తింటుంటే షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. దీని వల్ల ఇతర అవయవాలు కూడా



ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గాలని చూస్తున్నవారికి కూడా రాగులు ఎంతో దోహదం చేస్తాయని చెప్పవచ్చు. రాగుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తీసుకోవడంపై నియంత్రణ ఏర్పడుతుంది. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు ఉన్నవారు రాగులను రోజూ తీసుకుంటే బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.

### ఎముకలు, గుండె ఆరోగ్యానికి..

రాగుల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. విటమిన్ డి కూడా పుష్కలంగానే లభిస్తుంది. అందువల్ల రాగులతో రొట్టెలను తయారు చేసి తింటే ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియో పోరోసిస్ వంటి ఎముకల సంబంధమైన వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. రాగల్లో మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి గుండెకు ఎంతో మేలు చేస్తాయి. బీపీని తగ్గిస్తాయి. శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. రాగులతో రొట్టెలను తయారు చేసి తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా పనిచేస్తుంది. ఇలా రాగులతో అనేక లాభాలు కలుగుతాయి కనుక రాగులను రోజూ తినడం మరిచిపోకండి.





# ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లోకి టీం ఇండియా

## ఛాంపియన్స్ ట్రోఫీ సెమి ఫైనల్లో ఆస్ట్రేలియాను చిత్తు చేసిన భారత్
## బ్యాటింగ్, బౌలింగ్లోను సత్తా చాటిన భారత్











స్పోర్ట్స్ న్యూస్, 04 మార్చి(క్రాంతి న్యూస్ ):ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో దుబాయి వేదికగా జరిగిన తొలి సెమీ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాపై నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించిన టీం ఇండియా ఫైనల్స్‌లోకి ఎంటరైంది. సౌత్ ఆఫ్రికా, న్యూజిలాండ్ మధ్య జరిగే మరో సెమీ ఫైనల్ మ్యాచ్ విజేతతో టీం ఇండియా ఫైనల్‌లో తల పడనున్నది. నిర్ణీత 50 ఓవర్లలో 265 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన టీం ఇండియా మరో 11 బంతులు మిగిలి ఉండగానే విజయ తీరాలకు చేరుకుంది. విజయానికి చేరువలో ఉండగా హార్దిక్ పాండ్యా ఔటయినా 49వ ఓవర్‌లో మ్యాక్స్‌వెల్ వేసిన తొలి బంతిని కేఎల్ రాహుల్ సిక్సర్‌గా మలచడంతో 267 పరుగులతో టీం ఇండియా విజయం పూర్తయింది. స్పిన్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై టీం ఇండియా బ్యాటర్లు ఆచితూచి ఆడుతూ జట్టు స్కోర్ పెంచడానికి ప్రయత్నించారు. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసి గట్టి పునాది వేసిన విరాట్ కోహ్లీ.. ఈ మ్యాచ్‌లో కూడా 84 పరుగులతో టీం విజయంలో కీలక పాత్ర పోషించారు. 45 పరుగులకే ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఔటయినా, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్‌లతో మంచి భాగస్వామ్యాలు నెలకొల్పుతూ జట్టు విజయానికి బాటలు వేశాడు. కోహ్లీ 84 పరుగుల్లో ఐదు ఫోర్లు ఉన్నాయి. కోహ్లీ తర్వాత శ్రేయాస్ అయ్యర్ 45 పరుగులు, కేఎల్ రాహుల్ 42 పరుగులతో పర్వాలేదనిపించారు.శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్, విరాట్ కోహ్లీ తర్వాత నిలకడగా ఆడుతూ హార్దిక్ పాండ్యా 28 పరుగుల వద్ద ఎల్లిస్ బౌలింగ్‌లో మ్యాక్స్‌వెల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టాడు. హార్దిక్ పాండ్యా స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రవీంద్ర జడేజాతో కలిసి కేఎల్ రాహుల్ ఫినిష్ చేశాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్, ఆడం జంపా రెండేసి వికెట్ల చొప్పున, బెన్ ద్వార్షుయిస్, కూపర్ కొనొల్లీ చెరో వికెట్ తీశారు.

# మెస్సీ సారథ్యంలో..




స్పోర్ట్స్ న్యూస్,04 మార్చి (క్రాంతి న్యూస్):దక్షిణ అమెరికా జోన్ ప్రపంచకప్ ఫుట్‌బాల్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లో 13వ రౌండ్ మ్యాచ్‌ల కోసం 33 మంది ఆటగాళ్లతో అర్జెంటీనా ప్రాథమిక జాబితాను ప్రకటించింది. స్టార్ ప్లేయర్ లయనెల్ మెస్సీ సారథ్యంలో అర్జెంటీనా బరిలోకి దిగుతుంది.

ఈనెల 21న మాంటెవీడియోలో ఉరుగ్వే జట్టుతో... ఈనెల 25న బ్యూనస్ ఎయిర్స్‌లో బ్రెజిల్ జట్టుతో ప్రస్తుత ప్రపంచ చాంపియన్ అర్జెంటీనా తలపడుతుంది. 2026 ప్రపంచకప్ టోర్నీకి కెనడా, మెక్సికో, అమెరికా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. 2026 జూన్ 11 నుంచి జూలై 19 వరకు జరిగే ఈ మెగా టోర్నీలో తొలిసారి 48 జట్లు పోటీపడుతున్నాయి. దక్షిణ అమెరికా జోన్‌లో 10 దేశాలు క్వాలిఫయింగ్‌లో బరిలో ఉన్నాయి.

ఇప్పటికే 12 రౌండ్‌లు ముగిశాయి. నిర్ణీత 18 రౌండ్‌ల తర్వాత టాప్-6లో నిలిచిన జట్లు నేరుగా ప్రపంచకప్‌కు అర్హత సాధిస్తాయి. ప్రస్తుతం అర్జెంటీనా, ఉరుగ్వే, ఈక్వెడార్, కొలంబియా, బ్రెజిల్, పరాగ్వే జట్లు టాప్-6లో ఉన్నాయి. ఏడో స్థానంలో నిలిచిన జట్టు 'ప్లే ఆఫ్' మ్యాచ్ ఆడుతుంది. ఖతర్ ఆతిథ్యమిచ్చిన 2022 ప్రపంచకప్‌లో మెస్సీ కెప్టెన్సీలో అర్జెంటీనా జట్టు 1986 తర్వాత మళ్లీ జగజ్జేతగా నిలిచింది.

# కెరీర్ బెస్ట్ ర్యాంక్‌లో
# రిత్విక్ చౌదరీ, యూకీ బాంబ్రీ





స్పోర్ట్స్ న్యూస్,04 మార్చి (క్రాంతి న్యూస్):అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) డబుల్స్ ర్యాంకింగ్స్‌లో హైదరాబాద్ ప్లేయర్, భారత డేవిస్‌కప్ జట్టు సభ్యుడు బొల్లిపల్లి రిత్విక్ చౌదరీ తన కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను అందుకున్నాడు. సోమవారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో 24 ఏళ్ల రిత్విక్ తొమ్మిది స్థానాలు ఎగబాకి 65వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. సాంటియాగోలో జరిగిన చిలీ ఓపెన్ ఏటీపీ-250 టోర్నీలో కొలంబియాకు చెందిన నికోలస్ బరియెంతోస్‌తో కలిసి ఆడిన రిత్విక్ డబుల్స్ టైటిల్ గెలిచాడు.

దాంతో అతని ర్యాంక్ మెరుగైంది. మరోవైపు భారత్‌కే చెందిన యూకీ బాంబ్రీ కూడా తన కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను అందుకున్నాడు. అలెక్సీ పాపిరిన్ (ఆస్ట్రేలియా)తో కలిసి దుబాయ్ ఓపెన్ ఏటీపీ-500 టోర్నీలో యూకీ డబుల్స్ టైటిల్ గెలిచాడు. ఫలితంగా తాజా ర్యాంకింగ్స్‌లో యూకీ ఐదు స్థానాలు పురోగతి సాధించి 39వ ర్యాంక్‌లో నిలిచాడు. భారత దిగ్గజం రోహన్ బోపన్న ఒక స్థానం మెరుగుపర్చుకొని 21వ ర్యాంక్‌లో ఉన్నాడు

మెక్సికోలో జరిగిన అకాపుల్కో ఓపెన్ ఏటీపీ-250 టోర్నీలోసెమీఫైనల్ చేరుకున్న భారత ప్లేయర్ శ్రీరామ్ బాలాజీ మరోసారి కెరీర్ బెస్ట్ 61వ స్థానానికి చేరుకున్నాడు. భారత ఇతర ప్లేయర్లు అర్జున్ ఖడే 87వ స్థానంలో, జీవన్ నెడుంజెళియన్ 93వ స్థానంలో ఉన్నారు. బెంగళూరు ఓపెన్ ఏటీపీ-125 చాలెంజర్ టోర్నీలో డబుల్స్ టైటిల్ సాధించిన హైదరాబాద్ ప్లేయర్ అనిరుధ్ చంద్రశేఖర్ ఏకంగా 30 స్థానాలు మెరుగుపర్చుకొని 109వ ర్యాంక్‌లో నిలిచాడు. రామ్‌కుమార్ రామనాథన్ 19 స్థానాలు ఎగబాకి 167వ ర్యాంక్‌లో, సాకేత్ మైనేని 24 స్థానాలు పురోగతి సాధించి 220వ ర్యాంక్‌లో నిలిచారు.

## హీరో లేకుండా సినిమా తీస్తా: ఆసక్తికర కామెంట్స్ చేసిన సందీప్ వంగా



మూవీ న్యూస్,04 మార్చి (క్రాంతి న్యూస్):సందీప్ వంగా సినిమాలకు ప్రత్యేకమైన అభిమానులు ఉంటారు. తొలి చిత్రంతోనే టాలీవుడ్, బాలీవుడ్‌లలో తనకంటూ ఫ్యాన్ బేస్‌ను క్రియేట్ చేసుకున్నారీ దర్శకుడు. సాధారణంగా సందీప్ వంగా సినిమాల్లో హీరోలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని కామెంట్స్ వినిపిస్తుంటాయి. 'యానిమల్'లో స్త్రీని తక్కువ చేసి చూపించారని కొందరు సినీ ప్రముఖులు అసహనం వ్యక్తంచేశారు. తాజాగా ఈ దర్శకుడు ఆసక్తికర కామెంట్స్ చేశారు. అసలు హీరో లేకుండా సినిమా తీస్తానని చెప్పారు.

ఓ యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో పాల్గొన్న సందీప్ తన సినిమాలపై వచ్చిన విమర్శల గురించి మాట్లాడారు. అదే సమయంలో ఆయనకు ఓ ప్రశ్న ఎదురైంది. 'మీరు పాటలు లేకుండా సినిమా తీస్తారా? లేదంటే హీరో లేకుండా తీస్తారా?. రెండిటిలో ఒకదాన్ని ఎంచుకోండి' అని అడిగారు. దానికి సందీప్ వెంటనే సమాధానమిచ్చారు. "హీరో లేకుండా సినిమా తీయాలనేది నా ఆలోచన. ఒకవేళ అలాంటి సినిమా తీస్తే.. నా చిత్రాలను విమర్శించిన మహిళలు దాన్ని కూడా ఇష్టపడరు. కావాలంటే ఈ విషయాన్ని నేను రాసిస్తాను. 4, 5 సంవత్సరాల్లో నేను హీరో లేకుండా సినిమా తీస్తాను. ఇప్పుడు విమర్శిస్తున్న వారంతా '5 ఏళ్ల క్రితం సందీప్ చెప్పింది. చేసి చూపించాడు' అని మాట్లాడుకుంటారు" అని చెప్పారు.


ప్రస్తుతం సందీప్ వంగా ప్రభాస్ 'స్పిరిట్' పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా కలెక్షన్ల గురించి మాట్లాడుతూ.. దీని రికార్డులు బాహుబలిని దాటాలని లేదన్నారు. రూ.2000 కోట్లు అనేది చాలా పెద్ద విషయమన్నారు. ఇదైతే మంచి సినిమా అని చెప్పారు. ఎంత వసూళ్లు సాధిస్తుందనేది ప్రేక్షకుల చేతుల్లో ఉంటుందన్నారు.

## బాలీవుడ్‌కి మరోసారి !



మూవీ న్యూస్,04 మార్చి (క్రాంతి న్యూస్):భిన్నమైన పాత్రలు పోషిస్తూ తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోన్న కథానాయిక మాళవిక మోహనన్ . ప్రస్తుతం ఆమె కథానాయకుడు ప్రభాస్ సరసన పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. గతేడాది 'యుధ్రా' సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టి.. ఆశించిన మేరకు ఫలితాలు అందుకోలేకపోయిన ఈమె. ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టులో నటించనున్నట్లు సమాచారం. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రం కోసం ఓ పెద్ద సంస్థతో చేతులు కలిపినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మాళవిక సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## నేను ఆ 'సీత'గానే మిగిలిపోవాలి.. 'రామాయణ'లో ఆఫర్‌పై అలనాటి నటి



మూవీ న్యూస్,04 మార్చి (క్రాంతి న్యూస్):రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో సీతగా నటించి, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు అలనాటి నటి దీపికా చిఖాలియా . రామాయణానికి సంబంధించిన ఏ ప్రాజెక్ట్ వచ్చినా ఈ సీరియల్‌లో వారు కచ్చితంగా గుర్తొస్తారు. త్వరలోనే బాలీవుడ్‌లో భారీస్థాయిలో 'రామాయణ' అనే సినిమా రానున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో పాత్ర అవకాశంపై తాజాగా దీపికా మాట్లాడుతూ తనకు ఆసక్తి లేదని తెలిపారు. అలాగే ఆసక్తి చూపకపోవడానికి గల కారణాన్ని వివరించారు.

"రామాయణ్' తర్వాత అదే కాన్సెప్ట్‌తో తెరకెక్కిన కొన్ని సీరియల్స్‌లో కౌసల్య పాత్ర కోసం మేకర్స్ నన్ను సంప్రదించారు. అంగీకరించాలో, లేదో తెలియక గందరగోళానికి గురయ్యాను. అప్పుడు నా సోదరుడు ఓ మాట చెప్పాడు. 'నిన్ను అందరూ సీతగా గుర్తుంచుకున్నారు. నువ్వు సీతగానే మిగిలిపోవాలి' అన్నాడు. ఆ మాటలు నా మనసును హత్తుకున్నాయి. 'రామాయణ్' సీరియల్ తర్వాత వచ్చినవి ఏవీ ఆ స్థాయిలో గుర్తింపు పొందలేదు. నేను కూడా నా ఇమేజ్‌ను అలాగే కొనసాగించాలని నిర్ణయించుకున్నాను" అని చెప్పారు.

"దేవతలకు సంబంధించిన పాత్రలు పోషించినప్పుడు ప్రేక్షకులు మనల్ని కూడా దేవతలుగానే గుర్తుంచుకుంటారు. అందుకే వారి మనసుల్లో నేను ఇప్పటికీ సీతగానే నిలిచిపోయాను. అలాంటప్పుడు ఆ గుర్తింపును కాపాడుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. 35 ఏళ్లుగా అవకాశాల విషయంలో జాగ్రత్తగా ఉంటున్నా. ఇప్పుడు భారీ ప్రాజెక్ట్‌లో అవకాశం వస్తే మరో గుర్తింపు కోసం ఎందుకు ప్రయత్నిస్తాను?. ఇటీవల రెండు భారీ ఆఫర్లు తిరస్కరించాను. ఎప్పటికీ 'రామాయణ్' సీతగానే ఉంటాను. ఆ సీతగానే మిగిలిపోవాలి" అని చెప్పారు.

## నయనతారను బీట్ చేసిన సాయిపల్లవి



మూవీ న్యూస్,04 మార్చి (క్రాంతి న్యూస్):సినిమాలకు హద్దులుండవు. అదేవిధంగా తారల పారితోషికాలకు పరిదులుండకుండా పోతున్నాయనే చెప్పాలి. ఒక పక్క కొత్త వారు అవకాశాల కోసం పాకులాడుతుంటే, మరో పక్క ప్రముఖ తారలు తమ పారితోషికాన్ని పెంచుకుంటూ పోతున్నారని చెప్పడం అతిశయోక్తి కాదు. ముఖ్యంగా సక్సెస్‌ఫుల్ కథానాయికల పారితోషికం చూస్తుంటో అబ్బో అని అనకమానరు. దక్షిణాదిలో ఒకప్పటి వరకూ నటి నయనతారనే అత్యధిక పారితోషికం అందుకుంటున్న కథానాయకిగా పేరుగాంచారు. ఈమె బాలీవుడ్ చిత్రం జవాన్ కోసం రూ. 12 కోట్లు పారితోషికం తీసుకున్నట్లు ప్రచారం జరిగింది.

కాగా నటి సాయిపల్లవి ఇప్పుడు ఆమెను అధిగమించేశారనే ప్రచారం సామాజిక మాధ్యమాల్లో జోరందుకుంది. ఈమె నటించిన చిత్రాల్లో అధిక శాతం విజయాన్ని అందుకోవడమే ఇందుకు కారణం అని భావించవచ్చు. ఇటీవల తమిళంలో శివకార్తికేయన్‌కు జంటగా సాయిపల్లవి నటించిన అమరన్ చిత్రం పెద్ద విజయాన్ని అందుకుంది. ఆ చిత్రంలో సాయిపల్లవి నటన అందరి ప్రశంసలు అందుకుంది. ఇక తాజాగా నాగచైతన్యకు జంటగా నటించిన తండేల్ చిత్రం హిట్ అయ్యింది. దీంతో మంచి అవకాశాలు సాయిపల్లవి వైపు చూస్తున్నాయి. కాగా ప్రస్తుతం ఈ సహజ నటి రామాయణ అనే హిందీ చిత్రంలో సీతగా నటిస్తున్నారు.

నటుడు రణ్‌వీర్ కపూర్ రాముడిగానూ, యాష్ రావణుడిగానూ నటిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే షూటింగ్ దశలో ఉంది. అంతే కాదు రామాయణ చిత్రంపై భారీ అంచనాలు నెలకొంటున్నాయి కూడా. కాగా ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. అయితే ఇందులో తొలిభాగంలో నటించడానికే నటి సాయిపల్లవి రూ.15 కోట్లు తీసుకున్నట్లు ప్రచారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాగా నటి నయనతార ఇప్పటి వరకూ రూ. 12 కోట్లు దాటలేదని, ఆ విధంగా చూస్తే నటి సాయిపల్లవి ఆమెను దాటేశారని ప్రచారం సాగుతోంది. ఇందులో నిజమెంతో తెలియదు గానీ, పారితోషికం విషయంలో సాయిపల్లవి నటి నయనతారను అధిగమించారనే ప్రచారం మాత్రం సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేస్తోంది.

## సంక్రాంతికి వస్తున్నాం' 50 రోజుల రికార్డ్..






మూవీ న్యూస్,04 మార్చి (క్రాంతి న్యూస్):ఇటీవలి కాలంలో విడుదలవుతున్న సినిమాలు కనీసం 10 రోజుల పాటు బాక్సాఫీస్ వద్ద కొనసాగడం కష్టంగా మారింది. అయితే, సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏకంగా 50 రోజుల పాటు రికార్డ్ స్థాయిలో విజయవంతంగా పలు థియేటర్స్‌లలో పూర్తి చేసుకుని ఆల్‌టైమ్ ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. ఒక రీజనల్ సినిమా ఇంతటి విజయాన్ని అందుకోవడంతో చిత్ర యూనిట్ ఒక పోస్టర్‌ను విడుదల చేసింది.

పొంగల్ రేసులో జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం సినిమా విడుదలైంది. ఇప్పటికే రూ. 300 కోట్ల కలెక్షన్ల మార్క్‌ను కూడా ఈ మూవీ చేరుకుంది. అయితే, ఈ చిత్రం తాజాగా 92 కేంద్రాలలో 50 రోజులు పూర్తి చేసుకుంది. ఓటీటీలోకి ఈ మూవీ వచ్చేసినప్పటికీ వీకెండ్‌లో థియేటర్స్ ఫుల్ అవుతున్నాయి. కలెక్షన్లతో పాటు విజయవంతంగా లాంగ్ రన్‌లో ఈ చిత్రం విజయవంతంగా ప్రదర్శించబడుతుండటంతో అభిమానులు నెట్టింట పలు పోస్ట్‌లు షేర్ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో దేవర సినిమా 52 కేంద్రాలలో 50 రోజులు పూర్తి చేసుకుంది. అయితే, పుష్ప12 చిత్రం ప్రపంచవ్యాప్తంగా 300కు థియేటర్స్ పైగానే 50రోజుల పాటు విజయవంతంగా రన్ అయినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయాన్ని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించలేదు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com